ఈకాలం
THE HONEST TELUGU DAILY

వారి ఆకాంక్ష నెరవేరాలి!

ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఈకాలం, ఆదిలాబాద్ టౌన్ : ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా అహర్నిశలు ఉద్యమాలు చేసి... పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు స్వరాష్ట్ర స్వప్నం సాకారమైన తర్వాత సరైన ప్రాధాన్యత దక్కలేదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణా ఉద్యమకారులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. స్వరాష్ట్రంలో ఉద్యమకారులకు ప్రాధాన్యత దక్కడం లేదని, ఏళ్ళుగా సమస్యలకు పరిష్కార మార్గాలు చూపడంలో ప్రభుత్వం విఫలమవుతోందని మండిపడ్డారు. వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్, నాయకులు గంట జీవన్, జోగురవి, బోడిగెం శ్రీకాంత్, సాయి, ధోని జ్యోతి, ఉద్యమకారుల jac చైర్మన్ కారింగుల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టిఆర్ఎస్ పార్టీ..

జండా పండుగ!

తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ ఆవశ్యకతను తెలియజేస్తున్న లలిత. పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న లలిత, టిఆర్ఎస్ కార్యకర్తలు

ఈకాలం | న్యూస్ Devender Nukala

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా లో మంగళవారం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్, జిల్లా అబ్సర్వర్ మేక లలిత, బోథ్ మాజీ ఎమ్మెల్యే బాపూరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్సర్వర్ మేక లలిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పాలన బి ఆర్ ఎస్ హయాంలో కుంటుబడిందని, ఇప్పుడు మొత్తానికే వెనుకబడిపోయిందని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి టీఆర్ఎస్ పార్టీ బలమైన నాయకత్వంగా ఎదుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నాయకులు వేణుగోపాల్ యాదవ్, అసపు ప్రమోద్, సాగంటి రమేష్, కార్తీక్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటికల సాకారం!

మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులతో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, బట్టి సార్గాం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు

ఈకాలం | ఆదిలాబాద్ Devender Nukala

పేదల సొంతింటి కల సహకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. దుబ్బగూడలో లబ్ధిదారులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మెట్పల్లి శ్రీనివాస్ రెడ్డి, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంపీఓ నందిని, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తడిసేన వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.